# నెలపొడుపు

బి.వి.ఎస్.స్వామి

కథ

తప్పతాగి మోచేతులకు, మోకాళ్ళకు దెబ్బలతో రోడ్డుపక్కన పడిపోయాడు. ఎర్రటి ఎండ, వేసవి వేడి అతనిపై ఏమాత్రం ప్రభావం చూపలేకపోతున్నవి. అతని కోసం వచ్చే వాళ్ళు ఎవరు లేనట్లున్నారు. చాలాసేపుఅలా పడి ఉన్నాడు. మెదడులో చలనం వచ్చినట్లుంది. శరీరాన్ని కదపసాగాడు. కాని శరీరం కదలడంలేదు. అలాగే ఎండను భరిస్తూ, అచేతనంగా ఉండిపోయాడు. నాలుక పిడచగట్టింది. మెల్లగా లేచి నాలుగడుగులు వేసి నీడలో బోర్లాపడిపోయాడు. నీడకు మరి కాసేపు ఉండిపోయాడు. కాస్త పొట్టిగా, చామనచాయ, ఆకర్షణీయమైన అవయవ పొందిక, నిగనిగమెరుస్తున్న కళ్ళు, ఆత్మవిశ్వాసం మూర్తీభవించిన ఆడమనిషి వచ్చింది. వస్తూనే అతడి కాలర్‌పట్టి లేపింది. బరబరా గుంజుకుపోయింది. గూడుచేరి మీద నీళ్ళు కుమ్మరించింది. అప్పుడు పూర్తి సోయిలోకి వచ్చాడు. సోయిలోకి రాగానే బుద్ధిమంతుడిలాగా లేచి స్నానంచేసి తిండికి తయారయ్యాడు.

"అన్నం పెట్టు"

"ఇంక నేను ఎన్నేండ్లు వనవాసం చెయ్యాలె నీతోని" అన్నం పెడ్తూ అంది.


"ఊర్లెనే ఉంటివి. మందిలనే ఉంటివి. చిత్రంగ మాట్లాడుతున్నవు"

"తాగి రోడ్ల మీద పడవడ్తివి. ఇజ్జత్ పోయె కాలమచ్చె"

"నన్నందరు తాగుబోతు ఎదవ అని అననేబట్టిరి. ఇంక ఇజ్జత్ పోవుడేంది"

"తాగి రోడ్ల మీద పడ్డ నిన్ను లావట్టుకరావాల్నంటె నా మానం పోయినంత పని అయితంది"

"తాగిపడ్డంక, నన్ను ఇంట్ల దిగపెట్టుమని నీకు నేను చెప్పిన్నా" అంటూ తిండి ముగించి లేచాడు. తను కూడా తిండి ముగించింది. వంటపాత్రలు అన్ని సర్ది ముందు గదిలోకి వచ్చింది. వచ్చేసరికి అతను గుర్రుపెట్టి నిద్రపోసాగాడు. నిట్టూర్చింది. తనుకూడా కొంగు పరచుకొనిపడుకుంది. నిద్రకోసం కళ్ళుమూసుకుంది. రోజువారీ హింస నిద్రను అడ్డుకుంది. ఎన్ని తిట్లు, ఎన్నెన్ని తన్నులో. శరీరంపై దెబ్బ తాకని చోటుకోసం వెదకసాగింది. తగలనిచోటులేదని తెలిసి, కంటి నుండి వెచ్చని నీరు జారింది. పుట్టింది చిన్న కులంలో, పెరిగింది లేమిలో... చదువు సంధ్యలేదు, కాయ కష్టం తెలిసిన విషయం. ఓపికతో రోజులు దొర్లించడం నేర్చినపాఠం. వయసు వచ్చినాక, ఊహతెలిసాక, పెండ్లి- మెుగుడు- పిల్లలు అనే చట్రం ఎరుకయ్యాక తను కోరుకున్న దేమిటి? గుప్పెడు ప్రేమ. మరి తన బతుకిట్లయ్యింది ఎందుకు? దీనికి కారణం ఎవరు? ఎంతవరకు? ఒడ్డూ పొడుగు, కంటికి నదురుగా ఉన్నందున తను ఇతణ్ణి ఇష్టపడింది. సొంత ఇల్లు, పనితనం ఉన్నందున తన తల్లిదండ్రులు వీణ్ణి ఇష్టపడ్డారు. పెండ్లి అయింది. ఇద్దరు పిల్లలు. తాగడం మామూలుగా ఉండే అలవాటే. కాని ఇంతగా తాగడానికి కారణాలు ఏమిటి? జేబుల పైసలు లేకున్నా తాగుడు మానడంలేదు. చీప్‌లిక్కర్ అందుబాటులోకి వచ్చింది. దాంతోటి ఎక్కువయింది. గొడవలు ఎక్కువ యినయి. ఈ బెల్టుషాపులు పాడుగాను వీటితోటి సంసారం నాశనమైతుంది. చెబితే వినే మనిషి కాదు. ఈ సంసారం ఎట్లా నెట్టుకురావాలో మరి... పరిపరివిధాలుగా



ఆలోచిస్తూ... నిద్రలోకి వెళ్ళింది.

సాయంత్రం కావొచ్చింది. గబగబా లేచి తయారైంది. అంగడికి బయల్దేరింది.

"ఏయ్! జరాగు" కొంగుబట్టి లాగాడతను.

"మల్లేం బుట్టింది. చక్కగ పండు" అంది.

"నాకో వంద రూపాయలిచ్చిపో"

"నా దగ్గర పైసల్లేవు. అయినా నేనెందుకియ్యాలె. మీ అవ్వను అడుక్కో పో"

అంతే! మెడపై బలంగా కొట్టాడు. రొండికున్న సంచిలోంచి డబ్బు గుంజుకొని బయటకు నెట్టాడు. బొక్కబోర్లాపడ్డది.

"వీని తలపండు వల్గ" అంతకు మించి మాటలు రాలేదు.

క్రమంగా మాటలు ఎక్కిళ్ళ రూపం ధరించాయి. లేచి అంగడి దిక్కు బయలుదేరింది. కళ్ళనిండా నీటివల్ల కాబోలు రోడ్డంతా మసకగాకనపడ్తుంది. పెద్ద తుఫాను తోస్తె పరిగెత్తినట్లు నడుస్తుంది. నిజవే తను తుఫానులో చిక్కుకుంది. ఈరోజు జరిగింది ఆది కాదు, అంతం కాదు. ఏండ్ల నుండి జరుగుతుంది. ఎప్పటికప్పుడు మరవటానికి ప్రయత్నించుడేనాయే, సమస్యకు పరిష్కారమెట్లా దొరుకుతుంది. అంగట్లో పని ముగించుకొని ఇంటి కొచ్చింది.

పిల్లలిద్దరు ఆకలితోతల్లి కోసం ఎదురు చూస్తున్నారు. వండిపెట్టింది. తనూ తిన్నది.

"వీడింకా రాకపాయే" ఎదురుచూసింది.

"ఎక్కడనన్నా చావని" పడకేసుకుంది.

"సారాదుకాండ్లనే ఉన్నడో! రోడ్డు మీద సచ్చిండో" మేనువాల్చింది.

"బురదల పడ్డట్టాయె. ఈగండాలు ఎప్పుడు గడుస్తయో" నిద్ర కోసం కళ్ళు మూసుకుంది.

"శారదా! శారదా!!" అర్ధరాత్రి పిలుపు. లేచి తలుపు తీసింది.

"ఏందక్కా గీయాల్లకు వచ్చినవు"

"నీ మొగడు బగ్గతాగి, సోయిలేకుండ రోడ్డుమీద పడ్డడట. జీబుకొట్టిపోయిందని అంటున్నారు"

గబగబా పక్కసందులో ఉన్న అత్తగారింటికిపోయింది. "అత్తా! మామా" అంటూ బిగ్గరగా పిలిచింది. ఇద్దరు బయటకొచ్చి, విషయం తెలుసుకున్నారు. తలుపులు మూసుకున్నారు. తను ఒంటరిదయింది. ధైర్యం తెచ్చుకుంది. యాక్సిడెంట్ జరిగినచోటుకెళ్ళింది. యాక్సి డెంట్ జరిగిన ఆనవాళ్ళేం లేవు. అర్థరాత్రి. అలికిడిలేదు. నడిరోడ్డుపై అచేతనంగా భర్త. "ఉన్నాడో, పోయిండో" తేల్చుకోడానికన్నట్లు ముక్కుముట్టి చూసింది. "ఏముంది, అంతా అయిపోయింది" తేల్చుకుంది. గాభరాపుట్టింది.

ఆందోళనా, అలజడి నిండిన మనసుతో తన ఇంటి యజమానిని లేపింది. విషయం చెప్పింది.

"వాని శవం మాత్రం నా ఇంట్ల ఎయ్యద్దు" గట్టిగా చెప్పాడు.

అచేతనురాలయ్యింది. దిక్కుతోచడంలేదు. తన తల్లిగారు దగ్గరలేరు. కాళ్ళల్లో బలం సన్నగిల్లింది. ఒక్కసారిగా తను నిలుచున్నచోట మోరి మీద గద్దెపై కూలబడింది. అలా క్షణాలు, నిమిషాలుగా, నిమిషాల్ని గంటలుగా భయంగా కాలం గడిపింది. ఇంట్లో పిల్లలు గాఢనిద్రలో, బయట భర్త శాశ్వత నిద్రలో, తను మాత్రం నడమ కడపలో, నిరాశగా గడిపింది.

** ** **

తెల్లారింది. పదిమంది మూగారు. పదిరకాలుగా మాట్లాడుతున్నారు. "చీప్‌లిక్కర్" బలితీసుకుంది. జనం నిర్ధారించారు. "తాగిండు-సచ్చిండు" కొందరు తిట్టసాగారు. అయిన వాళ్ళందరూ దూరంగా ఉండటంతో కొందరి సమక్షంలో అతని అంత్యక్రియలు జరి

గాయి. సంప్రదాయం కావచ్చు, సంప్రదాయం వెనుక దాగిన అవసరం కావచ్చు, శారద పిల్లలతోసహా తల్లిగారింటికి వెళ్ళింది. తనింటికిరావడానికి, తనకు తానుగా రావలసిన ఆగత్యం శారదను మరికొన్నాళ్ళు తల్లిగారింట్ల ఉండేట్లు చేసింది. తల్లి, పిల్లలు వెరసి ముగ్గురు ఖాళీగా తింటూ గడపటం తల్లికి భారమైంది. సణుగుడు-గుణుగుడు తల్లితోనే ప్రారంభం కావడం విశేషం.

'నీ మొగనికి ఆస్తిల భాగం రాదానే' తెలిసిన విషయాన్నే కదిలించింది తల్లి.

'ఇల్లమ్మిన పైన వాని తాగుడుకే సరిపాయె" కూతురు జవాబు.

'నువ్వు, పోరగాండ్లు ఎట్ల బతుకుతరు?'

'మీరంతా లేరా, తలా ఒక చెయ్యి ఎయ్యిండ్రి'

'మీ అయ్య సచ్చినాంక, నాది కోడండ్ల మీది బతుకయ్యింది'

'నీ మీది బంగారం అమ్మి ఇయ్యి. మిత్తికి తిప్పుకుంట. కూలో, నాలో చేసుక బతుకుత'

'గా బంగారం చూసే నాకింత తిండి పెట్టవట్టిరి. అది నీకిత్తె నా నోట్లె మన్ను వడదా'

'నీ కొడుకులను నువ్వు సాదలేదా. నెలకు తలా ఇన్ని పైసలియ్యమను'

'మంచిది. అడుగుత. వాళ్ళిచ్చినప్పుడు ముల్లె గట్టి నీకిత్తలే'

'అంటె, ఇప్పుడు నా ఇంటికి నన్ను పొమ్మంటవా ఏంది"

"................."

తల్లి నుండి సమాధానం రాకపోయేసరికి దుఃఖం ముంచుకొచ్చింది. దిక్కుతోచని పరిస్థితి వచ్చింది. పిల్లలవైపు ఒకసారి చూసుకుంది. వాళ్ళకోసమైనా ధైర్యంగా ఉండాలనుకుంది. మొండి పట్టుదల తెచ్చుకుంది. నిండా పాతికేళ్ళు లేని తనకు ఎన్ని దెబ్బలు. అయినా ఒంట్లో రక్తమాంసాల ఉధృతి, బయట బొడ్డు తెంచుకొని పుట్టిన బిడ్డల పెంపకం, కర్తవ్యాన్ని నిర్దేశించాయి. ఒక ఉదయాన పిల్లల్ని తీసికొని అత్తగారింటికి బయల్దేరింది. నేరుగా వెళ్ళి అత్తగార్ని కలిసింది.

"ఇప్పుడే వస్తున్నావే" ఆప్యాయంగా పలకరించింది అత్త.

"అవును"

"గిన్నిరోజులు అటే పోయినవు" ప్రశ్నించింది అత్త.

"మీరెవ్వలన్న తోల్గపోను వత్తరనుకున్నా"

"ఎంబడి మీ అవ్వ రాలేదా"

'ఎవ్వలు లేందాన్నాయిన" నిష్ఠూరంగా జవాబిచ్చింది.

"బతికి ఉన్నప్పుడు నీ మొగడు ఎవల్నన్నా చూసిండా"

"నా మొగడు అంటున్నావు. నీ కొడుకు కాదా? వాడు పోవడానికి నేనేం చెయ్యాలె"

"ఎవలు ఏం జేసేదిలేదు. ఎవల కడుపుకు వాళ్ళు బతకాలె. ఇప్పుడైతె బువ్వ తిందువురా" అని లేపింది అత్త.

**అమ్మేవారు, కొనేవారి మధ్య బేరసారాలు ఊపులో ఉంటాయి. కొనుక్కున్నవారి చేతి నుండి దాదాపు లాక్కున్నట్టుగా కనిపించే వారు కొందరు. వారే చేపలను కడిగేవారు. అందరూ ఆడవారే. రకరకాల చేపలు. చివరకు చేపలన్నీ ఆడవాళ్ళ చేతుల్లోకి వస్తున్నాయి. కడుగుతున్నారు. ఒక్కో చేపను కడిగే తీరు ఒక్కోరకం.**

తెల్లారింది. అత్త పురాణం మొదలుపెట్టింది. కొడుకు పెండ్లి మొదలు, కొడుకు చావుదనుక తవ్విపోసింది. పొమ్మనలేక పొగపెట్టినట్లు చేసింది. అత్త ముచ్చట అర్థమయింది. ఏంజేయాల్నో మరొక్కసారి ఆలోచించుకుంది. ఇల్లుకాని ఇల్లు, తను ఉంటున్నా కిరా యింటికి బయలుదేరింది. తాళం తీసి నడింట్లో పిల్లల్ని ముందరేసుకునికూర్చుంది.

"ఎవలూ! శారదచ్చిందా" తలుపు తెరచి ఉండటం చూచి వచ్చిండు ఓనరు.

"ఇప్పుడే వచ్చిన బాపూ"

"అంత మంచిదేనా బిడ్డా"

"ఏం మంచి. మొగుడొక్కడే పోయిండు అనుకున్నా. కాని అందరు పోయిండ్రని ఇప్పుడు తెలిసింది"

"గట్లంటవెందుకు బిడ్డా! 'దిక్కులేనోల్లకు దేవుడే దిక్కు' ధైర్యంగా ఉండాలె"

"బాపూ! ఇప్పుడు నువ్వే నాకు దేవునివి. ఒక రెన్నెల్లదాక కిరాయి పైసలు అడుగకు" చేతులు జోడించి ప్రార్థించింది.

"నీ ఇష్టం బిడ్డ. నువ్వెప్పుడిత్తె అప్పుడు దీస్కుంట. ముందుగాల నువ్వు పనిలవడు.



తాగుబోతోని తోటే నీకు కష్టం ఉండె. ఇప్పుడు నీకు ఆ కష్టం లేదు. బడికి పోయే పోర గాండ్లేనయిరి. వాళ్ళు నీ పనికే అడ్డం ఉండరు. మంచిగ ఆలోచించు. ఇయ్యాల్ల మా ఇంట్లనే బువ్వతిను" అంటూ వెళ్ళిపోయాడు.

తీగకు ఆసరా దొరికినట్టయింది. లేచి పనిలో పడింది. ఉన్న ఒక్క గదిని శుభ్రం చేసింది. చక్కగా సర్దింది. పిల్లల్ని తయారు చేసింది. తనూ తయారైంది. సగం బరువు దిగింది. ఇంట్లో వాతావరణం తేలికైంది. భవిష్యత్తుకు చెందిన ఆశ ఏదో శారదలో మొలకేసింది. పిల్లలతోసహా అన్నం తినడానికి ఓనరు ఇంటికి బయలుదేరింది.

** ** **

అది జిల్లా కేంద్రం. పట్టణం నడిబొడ్డున మార్కెట్. కూరగాయల మార్కెట్ దాటుకుంటూ వెళితె ఓ వైపు మటన్ మార్కెట్. మరో వైపు చేపల బజార్. ప్రధాన కేంద్రం నుండి కొనుక్కొని వెళ్ళే చిన్న వ్యాపారులతో, అక్కడికి వచ్చి చేరే చేపలతో ఎప్పుడూ సందడిగా ఉంటుంది. అదేచోట చేపలు అమ్మేవారు, కొనేవారి మధ్య బేరసారాలు ఊపులో ఉంటాయి. కొనుక్కున్నవారి చేతి నుండి దాదాపు లాక్కున్నట్టుగా కనిపించే వారు కొందరు. వారే చేపలను కడిగేవారు. అందరూ ఆడవారే. రకరకాల చేపలు. చివరకు చేపలన్నీ ఆడవాళ్ళ చేతుల్లోకి వస్తున్నాయి. కడుగుతున్నారు. ఒక్కో చేపను కడిగే తీరు ఒక్కో రకం. బొమ్మెలాంటి నల్ల చేపలన్నీ ఇలపీటలకేసి రాకుతుంటే వచ్చే కర్...కర్...కర్ లాంటి శబ్దాలు ఒకచోట. చిత్ర, రహులాంటి తెల్ల చేపలను, చేప బ్రష్‌తో గీకుతుంటే పొలుసులు ఊడుతూ వచ్చే బర్... బర్...బర్‌లాంటి చప్పుళ్ళు మరోచోట. కొనుక్కున్నవారి చేతిలో నుండి చేపలను తీసుకోవడానికి ఓటీపడ్డ ఇద్దరు, ముగ్గురు స్త్రీల మధ్య పుట్టిన చిచ్చు తాలూకు సెగలు అంతట. వెరసి చేపల మార్కెట్. దీనికితోడు ఒక్కొక్కరి వద్ద కుప్పలుకుప్పలుగా పోగుపడ్డ చేప తలలు, తోకలు, పుచ్చె, సెన, తిత్తి, చేదులాంటి అనవసర పదార్థాల నుండి పుట్టుకొచ్చిన వాసన- నీసువాసన- కవుసు వాసన ఆ ప్రదేశానికి ఒక వాతావరణాన్నికల్పించింది. ఎంత శుభ్రం చేసికొన్న ప్రతి ఒకరి చేతికి అంటి వున్న బూడిద, నడుముకు చెక్కుకున్న పైసలసంచి, అలసటతో కనిపించే వారి మొహాలు వారి ఉనికిని తెలిపేవిగా ఉన్నాయి. అంతటి పాకురు, జల్గురులో సైతం ఎవరి స్థానాలు వారికి కేటాయించబడ్డట్టే ఉన్నాయి. ఆ స్థలాలకు, ఆ మనుషులు అలవాటయ్యారు. ఆ మనుషులకు, ఆ స్థలాలు పునాదులయ్యాయి. అలాంటి స్థలాన్ని ఒకదాన్ని స్వంతం చేసుకొని చేపలు కడుగుతూంది శారద. పనిలోశ్రద్ధ, చురుకుదనం, ఆకట్టుకొనే తీరు ఆమె సొంతం. అందుకే ఎక్కడ కొనుక్కున్నా, ఆమె దగ్గరకే వచ్చి కడిగించుకొనేవారు చాలామంది.

ఆమె పనితనం వారికి ఆమోదం. వారి ఆమోదం ఆమెకు ఆధారం.

"తల్లిగారింటి నుండి ఎప్పుడచ్చినవే శారదా"

"రెండ్రోజులయింది"

"మొగుడు పోయిండని కని... నీ పీడపయిం దె సెల్లె"

"............"

"నువ్వు రాక రెండు, మూడు నెల్లాయె బిడ్డా! ఇక్కనుంచెల్లి రోజురా"

"..........."

"సందమామ లెక్క ఉండేది. బుడ్డపరక లెక్క అయింది"

పక్కనున్న అమ్మలక్కలు పలకరించసాగారు. కొన్నిటికి జవాబులు, మరికొన్నిటికి మౌనం ఆమె సమాధానమైంది. ఆవిధంగా రోజులు, నెలలు గడచిపోయాయి. పాతను మరవడమేకాదు, కొత్త జీవితానికి అలవాటు పడింది. ఏడాదిదాటింది. పిల్లల తరగతులు మారాయి. శారద స్థితిగతులు మారాయి. ఆమె నడక, పొదుపు ఆమెను గట్టెక్కించాయి.

ఒకరోజు పనిలో... "ఏందే! బాగ ముందటికి పోయి కూసున్నవు" తోటి మనిషి గయ్‌మంది.

"రోజటి లెక్కనే కూసున్న" శారద జవాబు.

"చానోజుల నుండి సూత్తున్న. నాకచ్చే గిరాకిని నువ్వు గుంజుకుంటున్నవు"

"నా తోటి కొట్లాడ బుద్దైతున్నాదె"

"నేను అట్టిగనే కొట్లాడెదానోలె కనపడుతున్ననా. నిన్న నాకచ్చే కొర్రమట్టల గిరాకిని నువ్వు మలుపుకోలేదా"

"అనవసరంగ నన్ను కంట్లె పెట్టుకుంటున్నవు. నా ఉసురు నీకు తగులుద్దే"

మాటా, మాటా పెరిగింది. గొడవ పెరిగి పెద్దదయింది. నలుగురు గుమికూడారు. తలా ఒకమాట అనసాగారు. గొడవను పెంచజూసేవారు కొందరు, తగ్గించాలనుకొనేవారు కొందరు, చోద్యం చూసేవారు మరికొందరు. ఈ సమయంలోనే గుంపులోకి ప్రవేశించాడతడు. ఎక్కడి వాళ్ళనక్కడకు పంపించాడు. ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చాడు.

గయ్యాళికి నాలుగు చీవాట్లు అంటించాడు.

"దాంతోటి ఎందుకు పెట్టుకున్నావు" శారదను ప్రశ్నించాడు.

"అదే మొదలు పెట్టింది" శారద జవాబు.

"దాంది ఓర్వలేని గుణం. గంపనోరు"

"అట్లని నేను పడుకుంటపోతె అది అనుకుంట పోతది"

"నిన్ను బద్‌నామ్ చేయడానికి లక్ష తొవ్వలున్నాయి దానికి"

"ఏంజెయ్యాలె! ఎట్లయ్యేది అట్లయితది"

"అది నిన్నేమన్నంటె నాకు చెప్పు. దాని జోలికి పోకు" చెప్పుకుంటూ వెళ్ళిపోయారు.

అతనిది చేపల వ్యాపారం. బయటి నుండి చేపలు తెప్పించడం, అమ్మడం అతని పని. ఒక్కోసారి అతనే చేపలు పట్టి తెచ్చి అమ్మేవాడు. చదువుసంధ్యలు లేని అతను కులవృత్తినే నమ్ముకున్నాడు. వ్యాపారంలో కాస్త వెనకేసిండు కనుక అతనంటే అందరికి గురి. వయసుకు చిన్నవాడే అయినా చేసేది పెద్ద మనిషి వ్యవహారం. అతడు వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయింది శారద.

"ఏందే, వాని మొకాన్నే చూసుకుంట కూసున్నవు"

"మంచిమనిషి. మన కులపోడు."

"ముందటున్న చాపలు కడుగు. అటెన్క వాన్ని సూద్దువుగని"

"ఏమోనే, ఇవ్వాల కొట్లాటలకు సొచ్చు కచ్చిందు కనుక ఆగింది. లేకపోతె అది నన్ను కడుగుతుండె"

మొదటిసారి భయం అనే వేరుపురుగు శారద వెన్నెముకను పట్టుకుంది. జీవితం మామూలుగా వెళ్ళదీయడానికి కావలసిన డబ్బుందికదా అని సంతోషపడింది. పనిచేయడానికి ఒంట్లో శక్తి, మనసు వైరాగ్యం వైపు వెళ్ళని అనుకుండా పిల్లలు ఉండటం వల్ల యంత్రంలా బతకసాగింది.

"నీదేం తప్పు లేదుకదనే. ఎందుకు భయపడుడు"

"ఒక్కోన్ని సూత్తె మొత్తబుద్దయితదట. దిక్కు సక్కి లేనిదాన్ని అందుకే భయం"

"అంతపైనున్నాడే సూసుకుంటడు. నారు పోసినోడు, నీరు పోయడా"

"అదంత మనసు నిమ్మలం జేసుకొనేటాన్కె అనుకొనేది"

"ఏందో అంత. కడగటాన్కి చాపలు ఉన్నాయి" అంటూ వెళ్ళింది తోటిది.

మొదటిసారి భయం అనే వేరుపురుగు శారద వెన్నెముకను పట్టుకుంది. జీవితం మామూలుగా వెళ్ళదీయడానికి కావలసిన డబ్బుందికదా అని సంతోషపడింది. పనిచేయడానికి ఒంట్లో శక్తి, మనసు వైరాగ్యం వైపు వెళ్ళని అనుకుండా పిల్లలు ఉండటం వల్ల యంత్రంలా బతకసాగింది. ఏవైనా ఒడిదొడుకులు కాని అనారోగ్యంగాని వస్తేఎట్ల? అనే ప్రశ్న జరిగిన కొట్లాట నుండి పుట్టుకొచ్చింది. తనుచేసే పని, పరిస్థితులు, వాతావరణం, అన్నీ క్రమరాహిత్యంలో ఉన్నాయి. రక్షణ కరువై, నిస్తేజంగా బతుకు గడుస్తుంది. బతుకులో ఎక్కడో, ఎప్పుడో తారసిల్లిన సుఖం, సంతోషం గుర్తుకు రాసాగాయి. వాటి అన్వేషణలో మనసు ఉరకలు వేయసాగింది. తనువులో కొత్త వాసనలు ఊరసాగాయి.



తన పరిస్థితి తనకే స్పష్టంగా అర్థమవసాగింది. పరిపరివిధాలుగా పరుగెడుతున్న మనసును నియంత్రించ ప్రయత్నించింది. నిద్రకు ఉపక్రమించింది. భౌతికత, మానసిక చలనాన్ని నిర్దేశించడంవల్ల కొట్టుమిట్టాడసాగింది. పక్కలోనున్న పిల్లల కలవరింతలు ఆమె మనసుకు బ్రేకులు వేయ సాగాయి. పొద్దంతాపడ్డ శారీరక శ్రమ, కొన్ని గంటల మానసిక ఆలోచనతో అలసి నిద్రలోకి జారుకుంది.

** ** **

ఆ రోజు ఆదివారం. మార్కెట్లో సందడి ఎక్కువ. చేపలు కొనుక్కునేవాళ్ళు ఎక్కువ. కనుక గిరాకి ఎక్కువ. గిరాకిని దృష్టిలో ఉంచుకొని తుపాకి నుండి వెలువడ్డ తూటాలా ఇంటి పనులు చేయసాగింది. ఇంటి పనులన్ని ముగించుకొని తనతోబాటు బిడ్డను బయల్దేర దీసింది. ఇంతలో...

"శారదా! మార్కెటుకు పోతున్నవా" ఇంటి ఓనరు స్వరం.

"అవును"

"అయితే మా ఇంట్లకు కిలో చాపలు తీసుకురా"

"నేనచ్చెటాలకు అంబటాలయితది కాదె బాపు"

"అయితె మానె. మంచి చాపలు తీసుకరా"

"మంచియంటె? నీకు ఏంగావాలె" అవాంతరానికి విసుక్కుంది.

"మార్కెట్లకు ఏమేం వత్తయి"

"బొమ్మెలు, మార్పులు, పాపెర్లు, కొర్రమట్టలు, జెల్లలు, ఇంగ్లీసకాలు, బొచ్చెలు, పరకలు, గురిజెలు, చందమామలు, చిత్రాలు, రహులు, గంగరొయ్యలు... ఏవి కావాలంటె అవి తెస్త" ఇంటికి తాళంవేస్తూ అంది.

"నీ ఇష్టం. మొత్తానికి నల్లచేప తీసుకరా"

"సరెకని, నా కొడుకును మీ ఇంట్ల కూసుండపెట్టుకో. లేకపోతె ఆటకుమరుగుతలు" కొడుకును అప్పగించి బయల్దేరింది.

పరుగుపరుగున మార్కెట్లో వచ్చి వాలింది. అప్పటికే జనం చిక్కబడ్డరు. ఒక్కొక్కరే తనకు తెలిసినవాళ్ళు ఒకరిని చూసి, మరొకరు ఇలా ఎడతెగకుండా పనిసాగింది. చేతినిండా పని.

"ఇట్లనే ఉంటె, చాపలన్నీ అయిపోతయి. ఓ కిలో బొమ్మెచాపలు పట్టుకరాపో" కూతురుతో అంది.

"ఎందుకే"

"మన ఇంటి తాతకు కావాలన్నడు"

"పైసలు ఇయ్యి"

"చాపలైతె తెమ్మన్నాడుగని పైసలియ్యక పాయె ముసలాయన"

"నీ దగ్గర లేవా?"

"మా అమ్మ ఇయ్యమన్నాదని అతని దగ్గర తీసుకురాపో" అంటూ వేలు చూపింది.

"అతనా! ఆయన పేరేంది? అటువైపు చూస్తూ అతనెవరో పోల్చుకోలేక అంది.

"నారాయణ"

సరే అంటూ వెళ్ళి అతని వద్ద నిల్చుంది. పనిలో ఉండటంవల్ల దించిన తల ఎత్తడంలేదు. కాసేపు అలానే నిల్చుంది. ఇంకాసేపు ఆగి...

"అంకుల్" పిలిచింది.

"ఏంకావాలె"

తలెత్తి అడిగాడు.

"మా అమ్మ కిలో చాపలు ఇయ్యి మంది"

"మీ అమ్మా! ఎవరు వాల్లు"

"అగో... ఆమె" అంటూ వేలు చూపింది.

"ఏం పేరు" తట్టలోని చేపల్ని కది లించసాగాడు.

"శారద"

"శారదనా" ఆశ్చర్యంగా పిల్లకేసి చూసి శారదవైపు తిరిగాడు.

శారద ఇటువైపే చూస్తుంది. ఇద్దరి చూపులు కలిసాయి. "చాపలు ఇవ్వమ న్నట్లు" సైగ చేసింది.

"ఎవలకు మీకేనా" అడిగాడు.

"కాదు. మా ఇంటి తాతకు" జవాబిచ్చింది శారద కూతురు.

"ఎన్ని కావాలె"

"కిలో"

"మీకు కూడా ఇచ్చిన పో" అంటూ చేతిలో సంచిని పెట్టాడు. పని పూర్తి అయి, ఇంటికి త యారు అయే సరికి దాదావు మధ్యాహ్నం అయింది. ఇంటికి వెళ్తూ, వెళ్తూ నారాయణ దగ్గర ఆగింది శారద.

"పైసలు, రేపు రాంగ తీసుకత్త"

"అయ్యో! పైసలు ఎటుపోతయి.నన్ను రమ్మం టె నేనే వచ్చి తీసుకుంట"

"అయితె సాయంత్రం ఇంటిమొకాన రా" అం ది శారద.

ఆవిధంగా ఆ సాయంత్రం మొదలైన రాకపోక లు రాత్రిళ్ళ వరకూ దారితీశాయి.ఆ దారికి వెనుక అవసరాలు- ఆచరణలు, విరహం- వైభోగం, తెగింపు- మమేకం, కష్టాలు- సుఖాలు, భవిష్య త్ భయాలు, రక్షణ వలయాలు, ఇలా అనేకం అల్లుకుపోయి ఉన్నాయి. ఆవిధంగా ఏర్పడ్డ దారి క్రమక్రమంగా రహదారి అయింది. అతను- ఆమె ఒకరికొకరుగా, తోడూనీడగా కలిసి ఉండసాగారు. ఎందరో ఈ వ్యవహారాన్ని గమనించారు.కొందరు చెవులు కొరుక్కున్నవారైతే, మరికొందరు ఆడి పోసుకున్నవారు. అందరిలోనూ తీక్షణంగా గమ నించినవాడు, విషయాన్ని కదిలించినవాడు ఆ ఇంటి ఓనరు.

"బిడ్డా! ఎవలే వాల్లు" విషయానికి సూటిగా వ చ్చాడు.

"మార్కెట్ల పని చేస్తడు"

"ఏం కులం"

"మాకులం"

"పెండ్లయిందా? కాలేదా?"

"అయింది. ఇద్దరు పిల్లలు"

"కొసెల్ల ఉంటడా నీతోటి"

"ఏమో! ఎట్ల జెప్పాలె"

"తెల్వకపోతె, ఇదేం ఎవారం బిడ్డా!"


"ఇష్టం, అవసరం"

"అయితె, పెండ్లి జేసుకో"

"కుదురది"

"ఎందుకు"

"ఆయన పెండ్లాం ఊకుంట



దా? దాని ఉసురు నాకు కొట్టదా"

"భయంగల్ల కోడి బజార్ల గుడ్డు పెట్టిందట. గంత భయంఉన్నదానికి వానికెందు మరిగినవు"

"మరి, అతనో...?!"

"వాడు మొగోడు"

"........."

"ఏం మాట్లావేంది బిడ్డా, ఎన్కాముందు లేని దానివి. మంచి-చెడు తెలుసుకొనే వయసు నీ బిడ్డకు వచ్చింది. అది ఏడో తరగతి చదువుతుం ది. నీ ఎవారాలు అది అర్థం చేసు కుంటె ఎట్లుం టదో ఆలోచించినవా. నీ ఎన్కా, ముందు ఎవరు ఎన్ని మాటలు అనుకుంటున్నారో తెలుసా"

"తెలుసు. అన్నీ తెలిసే వానితోటి కూడిన"

"ఈ పద్ధతి మంచిదికాదు. నాఇంట్ల కూడా ఎదిగిన ఆడపోరగాండ్లు ఉన్నారు. నిన్ను ఇంట్ల ఉంచుకున్నందుకు నేనూ మాటలుపడాల్సి వచ్చిం ది. ఇట్లనేవాడు వచ్చిపోయేటట్లు ఉంటే,నా ఇల్లు ఖాళీచేయి" అంటూ వెళ్ళిపోయాడు.

బేలగా చూసింది. కలవరపడింది. అనివా ర్యంగా, అయిష్టంగా ఇల్లు మారింది. ఇల్లు మార డం, కిరాయి పెరగడం ఆమెను ఆర్థి కంగా దెబ్బ తీసింది. అక్కడ నారాయణ రాకపోకలకు వ్య తిరేకత వ్యక్తంకాలేదు. కాని శారదలో ఘర్షణ మొదలయింది. ఇల్లుకోసం వెతకడం, ఖాళీ చేయ డం, కొత్తింట్లో సర్దుకోవడం అనే పనుల్లోనేకాక, వీటికోసం తనుపడ్డ తపనలో నారాయణ పంచు కున్న భాగమెంత? అసలు ఇల్లు మారడానికి గల మూలకారణాలను అన్వేషిస్తూ, అతడు ఎన్నివిధా లుగా కార కుడయ్యాడో ఆలోచించసాగింది. అం దులోభాగంగానే తన జీవితంలో చోటుచేసుకున్న సంఘటనలు,మలుపులన్నింటిని మననం చేసుకో సాగింది. జరిగినవన్నీ తన ప్రమేయం లేనటువం టివే, తనను ప్రభావం చేసినటువంటివే. కేవలం నారాయణ సాన్నిహిత్యం తప్ప మిగతావేవి తను కోరి అందుకున్నవి కావనే విషయం అర్థంకాగానే ఒళ్ళు జలదరించింది.నారాయణ సాన్నిహిత్యాన్ని వదిలవరచుకోవాలని భావించింది. కాని "ఈ సంబంధం ఎంతకాలం కొనసాగుతుంది" అనే ఇంటి తాత ప్రశ్న వేధించసాగింది. "వయసులో ఉన్నంతసేపేనా!","అతనికి మోజు తీరేవరకేనా!", "ఎల్లకాలం సూత్రబద్ధమైనది మామధ్యలో ఏమైనా ఉందా?" ఇలాంటి అనేక ప్రశ్నలు గుప్పె డు మనసును ఛిద్రం చేశాయి.ఆ అలజడిలో, ఆ చింతనలో పడి రాత్రి ఎప్పటికో నిద్రపోయింది.

** ** **

"శారదా! శారదా"

"ఎవలు"

"గా బజార్ల నిలబడి ఏం ఒర్రుతు న్నవు లోపలికిరా" గబగబా లోపలికి వచ్చాడు నారాయణ. నింపాదిగా ఉన్న శారదను చూసాడు. "ఇవ్వాల మార్కె టకు రావా. ఎత్మినాన్‌గ కూసున్నావు"

"రోజు పనేనా. యాష్టత్తంది"

"బువ్వ తినుడు యాష్ట అనిపిత్త లేదా"

"నీ పాడుజెయ్య. ఓ ముద్దులేదాయె, ముచ్చటలేదాయె"

"ఇప్పుడేం జేద్దమంటవు"

"పన్నెండేండ్లకు వచ్చినయట. గా పుష్కరాలకు పోయి తానం జేసి వద్దాంపా"

"నీ తాగుబోతు మొగనితోటి గిట్లెప్పుడన్న మాట్లాడినావె"

"వాని జోలెందుకు. నడిమింట్ల"

"లేకపోతేందె. ఇనెటోన్ని ఉన్నాగనుక ఇని పిత్తన్నావు. ఎన్కటికి, ఇప్పటికి పైసపెర్గింది. భక్తి పెరిగింది. పుష్కరాలు పెరిగినయి. ఇంక గిసొం టియి చాల పెరుగుతయి సూడు"

"అన్నింటిని పైసతోటి ముడేయద్దయ్యా. మా అంటే వందో, రెండు వందలో ఖర్చు అయితయి గంతె"

"పైస గురించి కాదే నేను మాట్లాడేది. మ నం చాపలు పడుతున్నం, అమ్ముతున్నం. వాటి తోడే బతుకుతున్నం. ఇవన్నీ కూడా మానేరు డ్యాంలయే. మన బతుకులు డ్యాం తోటి కలిసి పోయినయి. అసొంటి మానేరుకు వదలచ్చినపు డు కలిసి తానం జేద్దాం. పుణ్యముంటది. దానికో అర్థం ఉంటది"

"నువ్వెప్పుడు ఎద్దమంటె తెద్దెమంటవు. అ న్ని పెడ ముచ్చట్లు. మానేరుకు ఎన్నడు వరదలు రావాలె"

"ఎంతల్నే. మఘ మర్రిందంటె మానేరు గడ్డ లు ఒర్రి సత్తయి"

"ఆ! అవి ఒర్రినట్లె. ఈ మొగోడు తానం జేసి నట్లె"

"ఏందే! మరుగుపాపెర మందు ఏసుకున్న మొగోన్ని నేను, నిన్ను మానేర్ల ముంచి లావట్టక పోతె చూడు.

"మరి ఇప్పుడు ఎటు పోతున్నావు"

"నేను పోవుడు కాదు. నిన్ను మార్కెటుకు తోల్కపోను వచ్చిన. ఇయ్యాల్లటె నుంచి హోటల్ గిరాకి ఒకటి మాట్లాడిన. ప్రతిరోజు కనీసం పది కిలోలచాప కడిగి వాళ్ళకు ఇచ్చిరావాలె. అందుకే జల్దిబయలుదేరు. ఇద్దరం కలిసిపోదాం"

ఆ విధంగా నారాయణతో కలిసి మార్కెట్‌కు బయలుదేరింది శారద.

"అమ్మా, మేం కూడా వత్తం.మమ్మల్ని బడి కాడ దించి పోండ్రి"

"సరే బయల్దేరుండ్రి. జల్లి" నారాయణ అంగీ కరించాడు. ఆ కుటుంబ భారాన్ని తల్లి, ఆ తల్లికి ఊతంగా అతను, వారి ఆప్యాయతతో పిల్లలు ఎదగసాగారు. ఒక కుటుంబం నిలదొక్కుకుంది. ఒక పొద్దు పొడిచింది. •